www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 19 అక్టోబర్ 2025

5

ఏలూరు

బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలి

సబ్ కలెక్టర్ బి.వినూత్న

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

బాలికలు అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు భవిత సాధించాలని సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అన్నారు. పట్టణంలోని జెడ్పి గరల్స్ హైస్కూల్ ఆవరణలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశలో చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరచడం ద్వారా నేటి పోటీ ప్రపంచంలో అత్యద్భుతమైన బంగారు భవితను అందిపుచ్చుకోగలరన్నారు. బాలికలు ఎక్కడైనా అవమానాలు, అవరోధాలు, దాడులు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రదానం చేశారు. స్త్రీ, శిశుసంక్షేమ శాఖ జిల్లా పీడీ శారద, సిడిపిఒ పిల్లి విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

విభజిస్తారా.. ఉంచేస్తారా..!

జిల్లాల విభజన సమస్యలపై ఉత్కంఠ

జిల్లా నుంచి విడిపోవాలని కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో ఆందోళనలు

పోలవరం జిల్లా ఏర్పాటుపై వీడని సస్పెన్స్

జిల్లాల విభజనపై నియమించిన మంత్రుల కమిటీ ఏమైనట్టో

నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లా కలపాలంటూ కొద్దిరోజుల క్రితం న్యాయవాదుల ధర్నా (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లాల విభజన సమస్యలపై కూటమి సర్కార్ ప్రజల మనోభావాలతో ఆటలాడుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విభజన సమస్యలపై మంత్రులు కమిటీ నియమిస్తున్నట్లు ఆగస్టు ఆరో తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రకటించారు. నెల రోజుల్లో నివేదిక ఇస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఒక్క అడుగూ ముందుకు పడిన పరిస్థితి లేదు. దీంతో జిల్లాల విభజన సమస్యలపై జనం రోడ్డెక్కుతున్న పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లా నుంచి విడిపోవాలని కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో సాగుతున్న ఆందోళనలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం 2022లో జిల్లాల విభజన చేసింది. ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి కొత్త జిల్లాల ఉనికి మొదలైంది. పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లాగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో కృష్ణా జిల్లాలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలు ఏలూరు జిల్లాలో కలిశాయి. అంతేకాకుండా రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ద్వారకాతిరుమల మండలాన్ని భౌగోళిక కారణాలతో ఏలూరు జిల్లాలోనే ఉంచారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో, కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలంటూ అక్కడి జనం అప్పట్లోనే కోరారు. తమకు విజయవాడ, మచిలీపట్నం అందుబాటులో ఉంటాయని, ఏలూరు దూరభారంగా మారడంతోపాటు రాకపోకలకు సౌకర్యంగా ఉండదని జనం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. 2024లో ఎన్నికల సభలో నూజివీడులో జరిగిన సభలో ప్రస్తుత సిఎం చంద్రబాబు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏజెన్సీని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోతుంది. ఇప్పటి వరకూ జిల్లాల విభజన సమస్యలపై ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి ఉంది. నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో కలపాలని పెద్దఎత్తున నిరసనలు సాగుతున్నాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని అక్కడి ప్రజలు వినతులు ఇస్తూ పెద్దఎత్తున ఆందోళనలు సాగిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న గణపవరం మండలాన్ని ఏలూరు జిల్లాలో కలపనున్నట్లు ప్రచారం సాగడంతో అక్కడి ప్రజలు సైతం తమను 'పశ్చిమ'లోనే కొనసాగించాలని ఆందోళనకు దిగిన పరిస్థితి తెలిసిందే. పోలవరం జిల్లా ఏర్పాటుపై ఏజెన్సీ ప్రజల్లో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.

మంత్రుల కమిటీ ఏమైనట్టు?

జిల్లాల విభజనలో లోపాలు, సమస్యలకు సంబంధించి ప్రభుత్వం మంత్రుల కమిటీని నియమించింది. ఆగస్టు ఆరో తేదీన కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం నెల రోజుల్లో కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపింది. నెలలు గడిచిపోతున్నా ఇప్పటి వరకూ మంత్రుల కమిటీ జిల్లాలో ఒక్కసారి కూడా పర్యటించలేదు. దీంతో జిల్లాల విభజన సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందా, లేదా అనే సందిగ్ధత నెలకొంది. విభజన సమస్యలపై నూజివీడు ఎంఎల్ఎ, మంత్రి కొలుసు పార్థసారధి, కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్‌పై జనం నుంచి తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. దీంతో నాయకులు సమాధానం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏలూరు జిల్లాలో ప్రస్తుతం ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలను విడదీయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తే ఏలూరు జిల్లాలో కేవలం నాలుగు నియోజకవర్గాలు మాత్రమే ఉంటాయి. గోపాలపురం నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో విలీనం చేసినా ఐదు నియోజకవర్గాలు అవుతాయి. జిల్లా అతిచిన్నదిగా మారిపోతుంది. దీంతో జిల్లాల విభజన సమస్యలను ప్రభుత్వం ఏవిధంగా పరిష్కరిస్తుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. జిల్లాల విభజన సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీ అసలు ఉనికిలో ఉందా..లేదా అన్న ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. జిల్లాల విభజన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల్లో అసహనం పెల్లుబుకు ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లాల విభజన సమస్యలపై ప్రభుత్వం వెంటనే తగు నిర్ణయం తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్ వెట్రిసెల్వి

మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - పెదవేగి

పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పెదవేగి మండలం నడిపల్లి కొత్తూరు కాలనీ మెయిన్ సెంటర్ వద్ద శనివారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో భాగంగా 'క్లీన్ ఎయిర్' స్వచ్ఛ గాలి థీమ్‌తో కార్యక్రమాన్ని జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మొక్కలు నాటితే సరిపోదని, సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. ప్రతిఒక్కరూ సైకిల్ వినియోగానికి, నడకకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇది పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టామని, సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న పనులకు సైకిల్ వినియోగం, ప్రతిరోజూ నడక, యోగా, వ్యాయామం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు, యూనిట్లలో వాతావరణం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆ యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యర్థ పదార్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితమవుతుందనే విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ యూనిట్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీపావళి రోజున వాతావరణం కలుషితం చేయని క్రాకర్స్‌ను మాత్రమే వాడాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ జి.త్రినాధబాబు, డిపిఒ కె.అనురాధ, తహశీల్దార్ ఎస్‌డి.భ్రమరాంబ, ఎంపిడిఒ కె.రవికుమార్, డిఇ టి.వివేకానందరావు, గృహనిర్మాణ లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య

మాట్లాడుతున్న వెంకటరామయ్య

ప్రజాశక్తి - ద్వారకా తిరుమల

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, జిఒ నెం.36, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27న విజయవాడలోని రాష్ట్ర సహకార సంఘం (ఆప్కాబ్) కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య తెలిపారు. శనివారం మధ్యాహ్నం ద్వారకాతిరుమల్లోని ఎల్ఎస్‌సిఎస్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ సహకార సంఘాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. సమస్యలపై ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడి మన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. 2019, 2024 వేతన సవరణ పెండింగ్లో ఉందని, వాటిని పరిష్కరించాలని, గ్రాడ్యుటీ సీలింగ్ ఎత్తివేయాలని, ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, సొసైటీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి వీరయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

10,650 ఇళ్ల నిర్మాణం పూర్తి

- వివిధ దశల్లో ఉన్న ఇళ్లు 1695 నెలాఖరుకు పూర్తి
- 31న మెగా హౌసింగ్ డే
- కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఇళ్ల లబ్ధిదారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పెదవేగి

జిల్లా వ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తికి ఈ నెల 31న మెగా హౌసింగ్ డే అవగాహనా సదస్సులు ఏర్పాటు చేశామని, మిగిలిన 1695 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. మండలంలోని నడిపల్లి కొత్తూరు కాలనీలో శనివారం వివిధ దశల్లో ఉన్న ఇళ్లను స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న పనులు పెండింగులో ఉన్నవి కూడా ఇల్లు పూర్తి చేసుకోలేకపోతే ఎలాగని ఆమె ప్రశ్నించారు. బిల్లులు జమైనప్పుడు సిబ్బంది మీకు వచ్చి చెబుతున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ గ్రామంలో 169 ఇళ్లు మంజూరురవ్వగా, 79 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని, మిగిలిన 90 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. ప్రతి లబ్ధిదారునితో ఎప్పటిలోగా పూర్తి చేసుకుంటారో అని ఒక కాగితం మీద రాసి ఇమ్మన్నామని, దీనివల్ల వారికి బాధ్యతతోపాటు మన 'ఇల్లు-మన గౌరవం'తో పూర్తి చేసుకుంటారనే ఆలోచనతో 31న జిల్లావ్యాప్తంగా మెగా హౌసింగ్ డే అవగాహనా సదస్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి జి.సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ జి.త్రినాధబాబు, డిపిఒ కె.అనురాధ, తహశీల్దారు ఎస్‌డి.భ్రమరాంబ, ఎంపిడిఒ కె.రవికుమార్, డిఇ టి.వివేకానందరావు, ఎఇ కె.ఉదయకిరణ్‌చౌదరి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో పనుల ప్రయివేటీకరణను నిలిపివేయాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ధర్నా

నగరపాలక సంస్థ వద్ద నినదిస్తున్న నేతలు, కార్మికులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ కార్మికులు చేయాల్సిన పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని నిలిపివేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల వెంకట్రావు, జిల్లా కార్యదర్శి అంగుళూరు జాన్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. గతంలో కాంట్రాక్టర్ల ద్వారా మున్సిపల్ పనులు జరిగిన కాలంలో కార్మికులకు కష్టానికి తగిన వేతనాలు లేవని, పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలను సైతం పొందలేకపోయేవారన్నారు. మున్సిపల్ కార్మికులు అర్ధాకలితో పస్తులతో జీవనం సాగించే వారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ అదేవిధంగా ఏలూరు నగరపాలక సంస్థలోని మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం అంటే కార్మికుల కడుపు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసమేనని విమర్శించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం జిఒ తీసుకురాగా, సిఐటియు ప్రతిఘటనతో నిలిచిపోయిందని, మళ్లీ అదే పద్ధతిని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. దీనిని మున్సిపల్ కార్మికులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని గత జులైలో నెల్లూరు నగరంలో ప్రవేశపెట్టారని, అక్కడ సిఐటియు ఆధ్వర్యంలోని మున్సిపల్ కార్మికులు ఆందోళన, పోరాటాలతో ప్రభుత్వం వెనక్కి తీసుకుందని తెలిపారు. ఏలూరు నగరంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆప్కాస్ ద్వారా మున్సిపల్ కార్మికుల నియామకాలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆప్కాస్‌లో నమోదైన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. వివిధ విభాగాల్లో మున్సిపల్ కార్మికులు చేసే పనులను ప్రయివేటీకరించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్కర సమయాల్లో సైతం మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని కొనియాడారు. ప్రయివేట్ కాంట్రాక్టర్లు లాభాల కోసం మాత్రమే పని చేస్తారని, వారి వద్ద పనిచేసే కార్మికులను అర్థ బానిసలుగా వెట్టిచాకిరీ చేయించుకుని అతి తక్కువ వేతనాలు ఇస్తారని అన్నారు. నగర ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మరింత మంది సిబ్బందిని ఆప్కాస్ ద్వారా నియమించాలని వర్క్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులతోపాటు సిఐటియు అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాకు జె.గోపి, ఎం.ఇస్సాక్, వైఎస్.కనకారావు, పి.రవికుమార్, బండి రాజు, సామ్రాజ్యం, గంగాధర్‌రావు నాయకత్వం వహించారు.

జూదాన్ని ఉక్కుపాదంతో ఆపాలి

- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు
- పోలీసు అధికారులకు మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టీకరణ



ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు నియోజకవర్గంలో జూదం వంటి అసాంఘిక కార్యక్రమాల నియంత్రణలో అలసత్వం వహించే పోలీసు అధికారులపై చర్యలు తప్పవని పోలీస్ అధికారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి హెచ్చరించారు. నియోజకవర్గంలో జూదం విచ్చలవిడిగా సాగుతుందనే పలు ఆరోపణలు, ఫిర్యాదులు మంత్రి దృష్టికి రావడంతో వర్చువల్ విధానంలో నియోజకవర్గ పోలీసు అధికారులతో మంత్రి పార్థసారధి సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, వారి కుటుంబాల అభివృద్ధి ముఖ్యమని అన్నారు. పురుషులు జూదాలకు, చెడు వ్యవసనాలకు బానిసలైతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జూదాన్ని అరికట్టడంలో పోలీసు అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకోవాలన్నారు. పలుచోట్ల ధన ప్రలోభాలకు లొంగి అధికారులు జూదాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఇకపై అలా జరిగితే సహించేది లేదని మండిపడ్డారు. మళ్లీ జూదాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వస్తే సంబంధిత ప్రాంత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాట్లాడుతున్న నాగేంద్రరావు

పోలవరం నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

వ్యకాస మండల మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

మూడు నెలలుగా గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టడంతో వ్యవసాయ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఐదో మండల మహాసభ కొత్తూరు గ్రామంలో షేక్ ఖాసీం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి నాగేంద్రరావు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా ఓవైపు గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టి ఉండటం, మరోవైపు అదును దాటడంతో రైతులు మిర్చి, పత్తి, పంటల సాగును విరమించుకున్నారని తెలిపారు. ముంపు మండలాల్లోని కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ తెలంగాణ ప్రాంతానికి వెళ్లి పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలాల్లోని నిర్వాసితులకు పునరావాస, ఇంటి పరిహారం, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఇక్కడి నుండి తరలించే తేదీనే కటాఫ్ తేదీగా నిర్ణయించి పరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు పునరావాస కాలనీల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా నాయకులు యర్రం సాయికిరణ్, వ్యకాస నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మయ్య, నగేష్, కుమారి, బాలరాజు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాకాస మండల అధ్యక్ష కార్యదర్శులుగా వరస మహాలక్ష్మి, షేక్ ఖాసీం ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి బాబు, బుర్రి రాముతోపాటు మరో తొమ్మిది మంది సభ్యులుగా నూతన కమిటీ ఎన్నికైంది.

ప్రకటనలు ఫుల్.. ఆచరణ నిల్..!

నకిలీ మద్యం గుర్తించడానికి ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ తీసుకురావడం, కర్నూలులో జరిగిన జిఎస్‌టి సభకు జిల్లా నుంచి జనాన్ని తరలించడం రెండు జిల్లాల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది.

నకిలీ మద్యం అంశంపై అటు ప్రభుత్వ హడావుడీ, వైసిపి ఆందోళనలతో జిల్లాలోనూ చర్చనీయాంశమైంది. గతంలో జంగారెడ్డిగూడెంలో మద్యం కారణంగా పలువురు మృతి చెందిన అంశాన్ని అంతా గుర్తు తెచ్చుకుంటున్నారు. అయితే మద్యం అమ్మకాలను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉన్నప్పుడు నకిలీ మద్యం అరికట్టడం ఎలా సాధ్యమనే ప్రశ్న అందరిలోనూ ఉత్పన్నమవుతోంది. రెండు జిల్లాల్లోనూ వేళాపాళా లేకుండా మద్యం అమ్మకాలు సాగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. అదే సమయంలో మద్యం దుకాణాల వద్ద ఘటనలు జరిగినప్పుడు కనీసం మానవత్వం చూపకుండా బాధితులను అలానే వదిలేస్తున్నారనేది ఇటీవల ఏలూరులో జరిగిన రెండు ఘటనల్లోనూ స్పష్టమైంది. ఏలూరులో మద్యం దుకాణం వద్ద ఒక వ్యక్తి మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. తాజాగా మరో వ్యక్తి మద్యం మత్తులో మద్యం దుకాణం వద్ద పడిపోయి తలకు తీవ్ర గాయమైతే పోలీసులు రంగంలోకి దిగి ఆస్పత్రికి పంపాల్సి వచ్చింది గానీ మద్యం దుకాణం నిర్వాహకులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇక నకిలీ మద్యం గుర్తించడానికి బాటిల్‌పై లేబుల్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలుస్తాయంటూ ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ తీసుకురావడం 'నవ్విపోదురుగాక మాకేటి సిగ్గు' అనే చందంగా ఉందనే వ్యాఖ్యానాలు విన్పిస్తున్నాయి. మద్యానికి బానిసై ప్రాణాలు కోల్పోతున్న వారు కార్మికులు, పేదలే ఉంటున్నారు. వారి వద్ద స్మార్ట్ ఫోన్ ఉంటుందా, లేక ఉన్నా అవన్నీ తెలుసుకునే అవగాహన వారికి ఉంటుందా, లేదా అనేది అందరికీ తెలిసిందే. నకిలీ మద్యంతో మృతి చెందిన కుటుంబాల్లో చాలామంది నిరక్షరాస్యులు ఉన్నారనేది జంగారెడ్డిగూడెం ఘటన స్పష్టం చేసింది. మరి నకిలీ మద్యం తయారీని అడ్డుకుని, మద్యం అమ్మకాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఎక్సైజ్ శాఖ, ప్రభుత్వం తమకేమీ సంబంధం లేదన్నట్లు ఒక యాప్ విడుదల చేసి చేతులు దులుపుకోవడం బాధ్యతారాహిత్యమే అనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా బెల్టుషాపులను, లూజు అమ్మకాలను నియంత్రిస్తే నకిలీ మద్యం అరికట్టే అవకాశం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్భాటపు ప్రకటనలు మాని ఆ దిశగా ఆచరణలో చర్యలు తీసుకోకపోతే ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్పదని హెచ్చరిస్తున్నారు.

ఇక కర్నూలులో జరిగిన జిఎస్‌టి సభకు పశ్చిమగోదావరి జిల్లా నుంచి ప్రత్యేక బస్సుల్లో జనాన్ని తరలించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అసలు జిఎస్‌టి తగ్గింపు ప్రతిఫలాలు జనానికి చేరేలా చూడాల్సిన పాలకులు, అధికారులు సైతం ఆ దిశగా చర్యలు మాని ప్రచార ఆర్భాటం సాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధరలు పెరిగినప్పుడు మాత్రం గంటల వ్యవధిలో ఎంఆర్‌పిపై పెరిగిన ధరలతో కొత్త స్టిక్కర్ వేసి వస్తువుల అమ్మకాన్ని జనం గుర్తు చేస్తున్నారు. జిఎస్‌టి తగ్గింపుతో ధరలు తగ్గించి అమ్మాల్సినా ఎంఆర్‌పి, కంపెనీ తగ్గించలేదని, అధికారిక ఉత్తర్వులు రాలేదని వ్యాపారులు వినియోగదారులకు మొండిచెయ్యి చూపుతున్నారు. ఈ విషయం రెండు జిల్లాల్లోని ఉన్నతాధికారులకు తెలుసు. మరి ఆ సమస్యలు పరిష్కరించకుండా ఈ ప్రకటనల ఆర్భాటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. భీమవరంలో జిఎస్‌టి బెనిఫిట్ బజారు ఏర్పాటు చేయడమంటే వ్యాపార సంస్థలు ధరల తగ్గింపునకు ససేమిరా అంటున్నాయనేది స్పష్టమవుతోంది. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో జనానికి జిఎస్‌టి తగ్గింపు ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

- విఎస్ఎస్‌వి.ప్రసాద్

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

చేవూరు వైఎస్ఆర్ కాలనీ వాసుల వేడుకోలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మండలంలోని చేవూరు వైఎస్సార్ కాలనీ వాసులు కోరారు. ఆక్వా చెరువులు సబ్ లీజుదారులతో శనివారం గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆక్వా చెరువుల నుంచి వచ్చే వ్యర్థ నీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయన్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ముంపు సమస్యను పరిష్కరించేందుకు శాశ్వతంగా మురుగు బోదె ఏర్పాటు చేయాలన్నారు. దీంతో భీమవరానికి చెందిన సబ్ లీజుదారుడు రామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువులో చేప పిల్లలు వేశానని, మరో ఆరు నెలల్లో పట్టుబడి కొస్తాయని, అప్పటివరకు తనకు సమయం ఇవ్వాలన్నారు. అప్పటివరకు ప్రతిరోజు కాలనీవాసులకు ఎలాంటి ముంపు ఇబ్బంది లేకుండా మోటార్ల ద్వారా ముంపు నీటిని బయటకు తోడేస్తానన్నారు. కాలనీ వాసులకు శాశ్వత బోదె ఏర్పాటు చేసే వరకు ముంపు సమస్య లేకుండా చూస్తానన్నారు. దీంతో సర్పంచ్ హామీ మేరకు అసంతృప్తిగానే కాలనీవాసులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లారు. అధికారులు శాశ్వత మురుగు బోదె ఏర్పాటు చేసే వరకు తమ నిరసనలు కొనసాగిస్తూనే ఉంటామని కాలనీవాసులు తెలిపారు.

జిల్లాస్థాయి చెస్ పోటీలకు భానుశ్రీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని గురజ జెడ్పి హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న రాజమహేంద్రవరపు భానుశ్రీ జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ హెచ్ఎం జి.సునీత శనివారం తెలిపారు. గుడివాడలో శుక్రవారం జరిగిన డివిజన్ స్థాయి చెస్ పోటీల్లో అండర్ - 17 బాలికల విభాగంలో గెలుపొందిన విద్యార్థిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా భానుశ్రీని పీడీ రత్నరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రోడ్డుపై గోతులు పూడ్చివేత

ప్రజాశక్తి - భీమడోలు

పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచి

పోలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు భవనాల శాఖకు చెందిన భీమడోలు-ద్వారకాతిరుమల రోడ్డుపై గోతులు పడి పాడవ్వడంతో మరమ్మతులు చర్యలు తీసుకున్న గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేనను పలువురు అభినందించారు. సాధారణంగా గోతులు పడిన రోడ్లను రాళ్లు లేదా గ్రావెల్ తో పూడ్చుతుంటారు. దీనికి భిన్నంగా సర్పంచి సదరు గోతులను పటిష్టమైన కాంక్రీట్ తో పూడ్చి రోడ్డును సరి చేయించడం గమనార్హం. ఒక విధంగా ఇది శాశ్వత పరిష్కారమని చెప్పవచ్చు. ఈ క్రమంలో శనివారం చేపట్టిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జనసేన నాయకులు ఎం.శ్రీను, సుభాని పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలి

ప్రజాశక్తి - ముసునూరు

విద్యార్థుల భవిష్యత్తు బాగుపడేందుకు ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని మండల పరిశీలకులు, డైట్ కాలేజీ ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్.జోజిబాబు అన్నారు. మండలంలోని గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో పాటు ఆయా సబ్జెక్టుల్లో ఉన్న ఉపాధ్యాయులతో శనివారం క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో పర్యవేక్షణకు వచ్చినప్పుడు కావాల్సిన అన్ని అంశాలతో సన్నద్ధమై ఉండాలని తెలిపారు.

బాణసంచా దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల్లో భద్రతా పరమైన అంశాలను సబ్ కలెక్టర్ వినూత్న, తహశీల్దార్ బద్రునాయక్, పోలీస్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు శనివారం తనిఖీ చేశారు. పట్టణంలో బాణసంచా దుకాణాల్లో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసేందుకు నూజివీడు సబ్ కలెక్టర్ జాయింట్ యాక్షన్ కమిటీ బృందం పర్యటించింది. క్రాకర్ దుకాణాలకు అగ్నిమాపక శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. భద్రతా నియమాలను ఉల్లంఘించిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేని, ప్రమాదకరమైన బాణసంచా అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం సంభవించినా తక్షణమే పోలీసులకు, అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించాలని సూచించారు.

కారాగారం సందర్శన

ప్రజాశక్తి - చింతలపూడి

మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధుబాబు కరాగారాన్ని శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు నిందితుల కేసు వివరాల గురించి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, తాగునీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు, తదితర విషయాలను నిందితులను అడిగి తెలుసుకున్నారు. నిందితులకు అందించిన ఉచిత న్యాయ సలహాల ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాధ్యతగా పని చేయాలని చెప్పారు. వంటశాల, స్టోర్ రూములను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారా పర్యవేక్షణాధికారి కృపానందం, జైలు సిబ్బంది, ప్యానల్ లాయర్లు ఎల్వి.చైతన్య, ఎం.సర్వేసు, జి.విజయరావు, సిహెచ్వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

వాగులో బైక్ బోల్తా : వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

బైక్ అదుపుతప్పి వాగులో బోల్తా కొట్టడంతో వ్యక్తి గాయాలపాలైన ఘటన మండలంలోని వంకావారిగూడెం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంకావారిగూడెం సమీపంలో కల్వర్టు కొట్టుకుపోయింది. దానికి మరమ్మతులు చేయకుండా వదిలేశారు. అప్పటి నుంచి మార్జిన్ గుండా వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం చంద్రుగొండ నుంచి పోతురాజు అనే వ్యక్తి వాడపల్లి కాలనీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి వెళ్తుండగా కల్వర్టు మార్జిన్ వద్ద బైక్ అదుపుతప్పి వాగులో పడ్డాడు. ఈ ప్రమాదంలో అతనికి గాయాలయ్యాయి. స్థానికులు ద్విచక్ర వాహనాన్ని బయటకు తీసి క్షతగాత్రుడిని స్థానిక పిహెచ్సికి తరలించారు. గత రెండేళ్ల క్రితం ఈ కల్వర్టు కొట్టుకుపోయింది. అప్పటి నుంచి కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మందుగుండు సామగ్రి స్వాధీనం

ఏలూరు స్పోర్ట్స్ : దీపావళికి అమ్మకాలు చేసేందుకు అనధికారికంగా వేరే ప్రాంతం నుంచి తీసుకొచ్చి నిల్వ చేసుకున్న టపాసులను టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. సుమారు రూ.80 వేల విలువైన ఈ సరకును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. టూటౌన్ గాంధీనగర్ విమలాదేవి స్కూల్ సమీపంలోని ఓ ఇంట్లో మందుగుండు సామగ్రి నిల్వ ఉన్నట్లు సమాచారం రావటంతో టూటౌన్ ఎస్ఐ లక్ష్మీనారాయణ శనివారం తమ సిబ్బందితో దాడి చేశారు. నిల్వ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడైన పోలుపల్లి కనకరాజుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

దేవపూడిలో బైక్ చోరీ

ముదినేపల్లి : మండలంలోని దేవపూడిలో బైక్ చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జోగి రామకృష్ణ ఆక్వా చెరువులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి వరుసకు తమ్ముడైన చిలకాబతిన హరీష్ బైక్పై జోగి రామకృష్ణ వద్దకు వచ్చాడు. రామకృష్ణ అర్జెంటుగా చెరువు వద్దకు వెళ్లాల్సి రావడంతో ఆ బండిపై చెరువు వద్దకు వెళ్లి పని చూసుకుని రాత్రి పది గంటలకు తిరిగి ఇంటికి వచ్చే సమయంలో బండి వద్దకు రాగా అక్కడ బండి కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. బండి చోరీకి గురైనట్లు రామకృష్ణ శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ వీరభద్ర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటం

- ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్
- సంఘం మండల మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడు పాటు పడుతుందని, పేదల భూములను పెద్దలకు(కార్పొరేట్లు) కట్టబెట్టెందుకు ప్రభుత్వాలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని, భూమి, కూలీ, ఉపాధి వ్యవసాయ కార్మిక సంఘ నినాదం ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట కళ్యాణ్ అన్నారు. ఆగిరిపల్లిలోని చాకిరి శివనాగరాజు(ప్రజా సంఘాల)ప్రాంగణంలో శనివారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం ఆరో మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, ఎస్కె.జహంగీర్భాషా, ఎం.నరేష్, సత్తు కోటేశ్వరరావు, స్టాలిన్, అర్జున్రావు, కిరణ్ కుమార్, తాతారావు, ఊళక్కయ్య, చిన్నాగిరిపల్లి, తోటపల్లి, ఈదులగూడెం, చొప్పరమెట్ల గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలి

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

అగ్నిమాపక అధికారి జి నాగరాజు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలకు దూరంగా ఉండాలని నూజివీడు అగ్నిమాపక అధికారి జి.నాగరాజు సూచించారు. బాణసంచా విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో కాసేపు ముచ్చటించారు.

ప్రశ్న.. మీ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి?

ఫైర్ ఆఫీసర్ : మా పరిధిలో నాలుగు మండలాలు ఉన్నాయి. నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు నాలుగు మండలాలు ఉన్నాయి.

ప్రశ్న : మీ పరిధిలో హోల్సేల్ వ్యాపారులు ఉన్నారా? ఎంతమందికి లైసెన్సులు ఉన్నాయి? వాటి కాలపరిమితి ఎంత?

ఫైర్ ఆఫీసర్ : మా పరిధిలో హోల్సేల్ వ్యాపారులు ముగ్గురు ఉన్నారు. అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయి. కాలపరిమితి సంవత్సర ఉంటుంది. ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ ఉంటారు. ఇక దీపావళి కోసం ప్రత్యేకంగా ఇప్పటివరకు 39 మందికి తాత్కాలిక లైసెన్సులను మంజూరు చేశాం. లైసెన్స్ కాల పరిమితి మూడు రోజులు మాత్రమే. చలానా రూ.500 మాత్రం చెల్లించాలి.

ప్రశ్న : దుకాణాలను తనిఖీ చేస్తారా?

ఫైర్ ఆఫీసర్ : ప్రతి దుకాణం వద్ద పూర్తి కాలం వ్యక్తిగత పర్యవేక్షణ ఉంటుంది.

ప్రశ్న : అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలు నడిపేవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఫైర్ ఆఫీసర్ : అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలు నడిపితే పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి వారి షాపులను సీజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : చివరిగా బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

ఫైర్ ఆఫీసర్ : దీపావళి సందర్భంగా ప్రజలంతా ఆనందంగా, ఉత్సాహంగా ఉంటారు. వాటితో పాటు అప్రమత్తంగా కూడా ఉంటే ప్రమాదాలు జరగకుండా నివారించ చవచ్చు. ముఖ్యంగా బాణసంచా కాల్చే ప్రదేశానికి దూరంగా బాణసంచా పెట్టుకోవాలి. ఇంట్లో అందరూ ఒకేసారి కాల్చకుండా కొంతమంది కాలుస్తుంటే కొంతమంది గమనిస్తూ ఉండాలి. రెండు బకెట్లతో నీళ్లు, ముగ్గులు, రెండు దుప్పట్లు సిద్ధంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా గ్రామాల్లో గడ్డివాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి. బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి. చిన్నపిల్లలను దగ్గర ఉండి జాగ్రత్తగా కాల్పించాలి. ఈ దీపావళి ప్రజలందరికీ ఆనందం నింపాలని కోరుకుంటూ ప్రజాశక్తి తరపున ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

చిట్ చాట్

పేరు మార్పు

బ్రమర శ్రీనివాసరావు, తండ్రి: బ్రవర సూర్యనారాయణ, గుండుగోలను, భీమడోలు మండలం (పోలీస్ డిపార్ట్మెంట్) అను నన్ను ఇక నుండి **బ్రవర శ్రీనివాసరావు,** తండ్రి: బ్రవర సూర్యనారాయణ గా పిలిచేలా సవరిస్తూ మరియు నా ఆఫీసు రికార్డ్ ల సవరణ నిమిత్తం ది. 29-07-1997 తేదీన AP Gazette Notification ప్రచురించినందున కోరడమైనది.

క్రీడారంగ అభివృద్ధికి జగదీశ్వరి కృషి ప్రశంసనీయం

- పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు
- ఘనంగా ఆమె పుట్టినరోజు వేడుకలు

పుట్టినరోజు వేడుకల్లో కొవ్వాసు జగదీశ్వరి

ప్రజాశక్తి - పోలవరం

క్రీడా రంగ అభివృద్ధికి, యువతను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి చేస్తున్న కృషి ప్రశంసనీయమని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని చేగొండపల్లిలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ ఛైర్మన్ రవినాయుడు హాజరయ్యారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలతో, తీన్మార్ వాయిద్యాలతో కన్నాపురం అడ్డరోడ్డు నుంచి వాహనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆమె మరిన్ని సేవలందించాలనే ఆకాంక్షతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, యువతకు వాలీబాల్ కిట్లను అందించారు. చేగొండపల్లిలో భారీ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిసి ఎస్టిటిడబ్ల్యుఇపి జనరల్ సెక్రటరీ బి.విజయ్కుమార్నాయక్, ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్, టిడిపి నాయకులు చింతల వెంకటరమణ, టిడిపి మండలాధ్యక్షులు బొడ్డు కృష్ణ, కుంచె దొరబాబు, గంగిరెడ్ల మేఘనాదేవి, జనసేన నాయకులు పోల్నాటి బాబ్జి, జనసేన మండలాధ్యక్షులు గుణపర్తి చిన్ని, గంటా శ్రీను, పలువురు నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబరాలతో శాస్త్రీయ విజ్ఞానం

ప్రజాశక్తి - ముసునూరు

ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచే విధంగా నిర్వహించాలని జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణరావు అన్నారు. మండలంలోని పల్లెర్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు-2025 పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెకుముకి పోటీలు ఈనెల 22న పాఠశాల స్థాయిలో, నవంబర్ ఒకటో తేదీన మండల స్థాయి పరీక్షలు, జిల్లా స్థాయిలో నవంబర్ 23న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 ,13, 14 తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె.విజయ్రత్నబాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోనేరు శ్రీదేవి, ముద్దాయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జనవిజ్ఞాన సభ్యులు దారపురెడ్డి భాస్కరరావు, ఉపాధ్యాయులు పాబోలు నాగేంద్రరావు, తొమ్మండ్రు యువరాజు, పీడీ బి.సుకుమార్, టివి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అమరావతి నిర్మాణానికి పురోహితుల విరాళం

ప్రజాశక్తి - ముదినేపల్లి

దాతలను సత్కరిస్తున్న మనోజ్

అమరావతి నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ వైద్యులు అంబుల మనోజ్ అన్నారు. మండలంలోని గురజ శివాలయంలో అమరావతికి జీవం పోద్దాం రూ.116 సాయం చేద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 కుటుంబాలకు చెందిన పురోహితుల దంపతులు రూ.116 తమ వంతు విరాళాలను ఎపిసిఆర్డిఎ బ్యాంకు ఖాతాకు క్యూఆర్ కోడ్ ద్వారా పంపించారు. పురోహితుల దంపతులకు మనోజ్ శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.

భీమడోలు ఎస్ఐగా షేక్ మదీనా భాషా

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు ఎస్ఐగా షేక్ మదీనా భాషా శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన తొలుత వీరవల్లి, మొగల్తూరు, ఏలూరు 1, 2, 3 టౌన్ పోలీస్స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐగా పని చేస్తూ బదిలీపై భీమడోలు వచ్చారు.

ఆర్జియుకెటి విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

విజయవాడ సిద్ధార్థ కళాశాలల ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన పిబి సిద్ధార్థ కళాశాలలో జరిగిన నవోన్మేషికోత్సవం-2025లో సాంస్కృతిక పోటీల్లో భాగంగా ఆర్జియుకెటి ట్రిపుల్ ఐటీ కళలు, సంగీత సాంస్కృతిక విభాగం విద్యార్థులకు బహుమతులు లభించాయి. పాల్గొన్న ఏడు విభాగాలకు ఆరు విభాగాల్లో జయకేతనం ఎగరవేశారు. మొత్తం ఆరు విభాగాల్లో కలిపి రూ.36 వేల నగదు బహుమతిని విజేతలు అందుకున్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలోని గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులు మెగా హౌసింగ్ డే కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని నిర్మాణాలను వేగవంతం చేయాలని, లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపిడిఒ పద్మావతిదేవి కోరారు. భీమడోలు, గుండుగొలను గ్రామాల్లో గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఎఇ ఆధ్వర్యంలో శనివారం వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఒ లబ్ధిదారులతో మమేకమయ్యారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించినట్లు ఎంపిడిఒ తెలిపారు.

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

O.S.No. 114/2024

Between:

జి. సెల్వీ కుమార్ ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన జి. సెల్వీ కుమార్ భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 32/2019 in OS. No. 190/2013

Between:

వాదులు/డిక్రీ హోల్డర్స్: శిద్దాని వెంకట కోట సత్య సూర్యవతి (died) అండ్ 6 others

Vs

ప్రతివాది/జె.డి.ఆర్: కొట్టు రామాంజనేయులు

పై నెంబరు అమలు గ్రంధములో వాదులు/డిక్రీ హోల్డర్స్కు రావలసిన డిక్రీ బాకీ రాబట్టుకొనే నిమిత్తం జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని **ది. 10-11-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** లగాయతు నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు వేలం వేయబడును. కావున సదరు వేలంలో పాల్గొని పాట పాడుకోవలసినదిగా యిందుమూలముగా యావన్మందికి తెలియ పరచడమైనది.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన మొగల్తూరు మండలం, రామన్నపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, మొగల్తూరు రెవెన్యు గ్రామం తాలూకు **ఆర్.యస్.నెం.1081లో పూరా య.9-60 సెంట్లలో పడమర వైపున, య.5-30 సెంట్లలో య.2-65 సెంట్లకు హద్దులు.**

తూర్పు	:	**కొట్టు వెంకట సత్యలక్ష్మి పద్మావతిగారి భూమి**
దక్షిణము	:	**గన్నాబత్తుల కృష్ణమూర్తిగారి భూమి**
పడమర	:	**మునగాల రామారావుగారి భూమి**
ఉత్తరం	:	**అనంతపల్లి రామమోహనరావుగారి భూమి**

యీ హద్దుల మధ్య గల య.2-65 సెంట్లు భూమిన్ని సదరు భూమిలోనికి నీటి వనరులు మరియు దారి మార్గపు హక్కులతో సహా

డి.హెచ్.ఆర్.విలువ: **Rs. 8,68,623/-**
అమీనా విలువ: **Rs. 35,75,000/-**

ముత్యాల వెంకట సుబ్బారావు
నరసాపురం అడ్వకేటు
ది.18-10-2025 నరసాపురం- 534275,
సెల్: 94913 73687

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

I.A.No. 676/2024 in O.S.No. 100/2024

Between:

ఎన్. కొండలరావు ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన ఎన్. కొండలరావు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

O.S.No. 100/2024

Between:

ఎన్. కొండలరావు ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన ఎన్. కొండలరావు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

I.A.No. 720/2024 in O.S.No. 113/2024

Between:

కె. రాంబాబు ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన కె. రాంబాబు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఆగిరపల్లి మండలం కొత్త ఈదర గ్రామానికి చెందిన లిడి నాగరాజి కుటుంబానికి రూ.40 వేలు, చాట్రాయి మండలం చనుబండకు చెందిన ఎస్కె.సుభాని కుటుంబానికి రూ.2.39 లక్షల ఎల్ఒసి పత్రాన్ని అందించారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలో జరిగిన సెలక్షన్స్లో మండల పరిధిలోని అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు 12 మంది ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్ఎం విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెప్పారు. తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర, క్రీడాకారులను అభినందించారు.

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

O.S.No. 113/2024

Between:

కె. రాంబాబు ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన కె. రాంబాబు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

In The Court Of The Civil Judge (Junior Division) at Bhimadole, Eluru Dt

I.A.No. 724/2024 in O.S.No. 114/2024

Between:

జి. సెల్వీ కుమార్ ...Plaintiff

మరియు

వై. రామలక్ష్మి వగైరాలు ...Defendants

To. యనమండ్ర రామలక్ష్మి, W/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం.(**D1**)
2. యనమండ్ర విశ్వతేజ, S/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D2**)
3. యనమండ్ర వైష్ణవి, D/o. (లేటు) దుర్గాప్రసాద్, శాంతి కాన్వెంట్ వద్ద, భీమడోలు, భీమడోలు మండలం. (**D3**)

పై నెంబరు దావాను వాది అయిన జి. సెల్వీ కుమార్ భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధములో 1వ, 2వ, 3వ ప్రతివాదులైన 1.యనమండ్ర రామలక్ష్మి, 2. యనమండ్ర విశ్వతేజ, 3. యనమండ్ర వైష్ణవి భీమడోలు వార్కి నోటీసు నిమిత్తం **ది. 27-10-2025 తేదీకి** వాయిదా అయివున్నది. కావున 3గురు ప్రతివాదులు కోర్టు వారు ఎదుట **ది. 27-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్స్పార్టీ చేసి దావా తీర్మాణము చేయబడును.

(శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం)

ఎస్. గోపాలకృష్ణ
ఎల్. సుధారాణి

భీమడోలు వాది తరుపు న్యాయవాదులు,
ది.10-10-2025 భీమడోలు
సెల్ నెం: 93913 35373

దావా సమను

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 34/2015

Between:

1. శ్రీ గడ్డి జయ ఆదిత్య దుర్గ ఫణీంద్ర
2. శ్రీ దాడి మురళీ సాయి పవన్ కుమార్

-వాదులు

మరియు

1. శ్రీమతి గడ్డి సూరమ్మ (డైడ్)
2. గడ్డి వెంకటేశ్వరరావు (డైడ్)
3. గడ్డి సూరిబాబు & వగైరా **-ప్రతివాదులు**

ప్రతివాదులు 7 టు 12:

7. శ్రీమతి కె.లక్ష్మి భర్త: ఉమా మహేశ్వరరావు,
8. బొజ్జ సాగర్, తండ్రి : నాగేశ్వరరావు,
9. బొజ్జ సౌజన్య, తండ్రి: నాగేశ్వరరావు,

(7 టు 9 ప్రతివాదులు నివాసం : డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వీధి, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, (ప్రస్తుతం ఏలూరు జిల్లా).

10. శ్రీమతి గడ్డి వెంకటరమణ, భర్త: లేటు వెంకటేశ్వరరావు,
11. గడ్డి వెంకట కృష్ణ కిషోర్, తండ్రి : లేటు వెంకటేశ్వరరావు,
12. చనపతి మహేశ్వరి, భర్త: నాగేశ్వరరావు

(10 టు 12 ప్రతివాదులు నివాసం : డోర్నెం. 8-117, ఇ-సేవ కేంద్రం వద్ద, పంగిడిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం, (ప్రస్తుతం ఏలూరు జిల్లా). (ఐ.ఎ.నెం. 163/2022, తేది: 03.01.2025 ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదులు 79. మరణించిన 1వప్రతివాది యొక్క వారసులుగా ఈ దావాలో చేర్చబడినారు). (ఐ.ఎ.నెం. 163/2022, తేది: 03.01.2025 ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదులు 10 టు 12, మరణించిన 2వ ప్రతివాది యొక్క వారసులుగా ఈ దావాలో చేర్చబడినారు).

పై నెంబరు దావాలో ప్రతిపాదిత 7 టు 12 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించుచున్ననూ, వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు **ది. 30-10-2025వ తేదీ, ఉదయం 10-30 నిIIలకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అల్లూరి సుధా దీపిక
అడ్వకేట్ కొవ్వూరు
శ్రీ బి.వి. కృష్ణారెడ్డి,
స్థలం: కొవ్వూరు, అడ్వకేట్, ఏలూరు.
తేది:17-10-2025. సెల్: 9346792907